- వెస్ట్‌బ్యాంకులో ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులు
- అల్ట్రాసౌండ్‌తో ప్రొస్టేట్ క్యాన్సర్‌కు చెక్
- కర్ణాటక, మహారాష్ట్ర మధ్య రాజుకున్న వివాదం
- ఉక్రెయిన్‌పై డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా
- జూన్ 26న విద్యుత్తు ఉద్యోగుల సమ్మె

-లోపలి పేజీల్లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 24.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 260 || వెల (Price) రూ.6.50

ఏకాదశి

సోమవారం, సూర్యోదయం: 6-38, సూర్యాస్తమయం: 6-21. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి పగలు 1-45 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ సాయంత్రం 6-59 వరకు. వర్జ్యం: రాత్రి 2-49 నుంచి తెల్లవారుజామున 4-23 వరకు. రాహుకాలం: ఉదయం 8-06 నుంచి ఉదయం 9-33 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-52 నుంచి పగలు 1-39 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి పగలు 3-59 వరకు. అమృతకాలం: పగలు 2-07 నుంచి పగలు 3-44 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline






# సొరంగంలో ప్రాణాలు..

# చేష్టలుడిగిన సర్కారు

## 48 గంటలుగా మట్టి దిబ్బల కిందే 8మంది కార్మికులు

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కూలినా కన్నెత్తి చూడని సీఎం



టన్నెల్ టెన్షన్ | ఆదివారం శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్‌లోకి ప్రవేశించి.. మట్టిదిబ్బ కూలిన ప్రాంతానికి నడుచుకుంటూ వెళ్తున్న జాతీయ విపత్తు నిర్వహణ బృందాలు, ఇతర రెస్క్యూ టీమ్‌ల సభ్యులు

*మేడిగడ్డలో కుంగింది ఒక్క పిల్లర్. ఆ ప్రమాదంలో ఒక్క ప్రాణమూ పోలేదు. కానీ కాంగ్రెస్ పెట్టిన గగ్గోలు అంతా ఇంతా కాదు. రిపేరు చేస్తానని నిర్మాణ సంస్థ చెప్తున్నా పెడచెవిన పెట్టారు. కుంగిన పిల్లర్‌ను చూపించి మొత్తం కాళేశ్వరాన్నే నిందించారు.*

ఒక్క పిల్లర్ కుంగితే గాయి చేసిన కాంగ్రెస్సే.. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నది. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలితే బయటకురాకుండా తొక్కిపెట్టే ప్రయత్నం చేసింది. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ కూలి, 8 మంది కార్మికులు లోపలే చిక్కుకుపోయినా పట్టనట్టే ఉంటున్నది. ప్రమాదాన్ని తక్కువ చేసి చూపడానికి పాట్లు పడుతున్న ప్రభుత్వం.. సహాయచర్యల్లో మాత్రం ప్రేక్షక పాత్రకే పరిమితమైంది. ఇంత జరిగినా సీఎం రేవంత్‌రెడ్డి తన పర్యటనలు ఆపలేదు.. ఎన్నికల ప్రచారాన్నీ ఆపలేదు.. ప్రమాదస్థలికి వెళ్లే ప్రయత్నమూ చేయలేదు.

- రంగంలోకి ఆర్మీ.. తండ్లాడుతున్న రెస్క్యూ టీములు
- ఘటనాస్థలానికి 50 మీటర్ల దూరం వరకే బృందాలు
- ఇంత జరిగినా ప్రభుత్వం వైపునుంచి కనిపించని వేగం
- ప్రమాద తీవ్రతను తగ్గించి చూపేందుకే సర్కారు పాట్లు
- ఇద్దరు మంత్రులు మినహా ఎవరి పర్యటనల్లో వాళ్లు
- ఆ జిల్లాల మంత్రులకే బాధ్యతలు అప్పగించి తన టూర్లలో బిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్
- నేడు కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి సీఎం
- నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లో పర్యటన
- ప్రాణాలు పోతుంటే, ఎన్నికల ప్రచారం ముఖ్యమా?
- ముఖ్యమంత్రి తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

### మేడిగడ్డపై గాయి.. ఇప్పుడేదీ?

పిల్లర్ కుంగితేనే అల్లరి చేసిన కాంగ్రెస్ నేతలు ఎస్‌ఎల్‌బీసీ ఘటనపై మాట్లాడరెందుకు?: తలసాని › 2

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ కుప్పకూలి.. అందులో 8 మంది ఉద్యోగులు, కార్మికులు చిక్కుకుపోయారు. అసలు వారు ప్రాణాలతో ఉన్నారో? లేరో?నని.. ఎలాగైనా క్షేమంగా తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలంతా రెండు రోజులుగా ఉత్కంఠగా ఎదురుచూస్తుంటే.. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు కూలి ఎనిమిది మంది ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నా.. అదేమీ పట్టనట్టు ఆయన పనుల్లో ఆయన బిజీగా ఉన్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం ఇద్దరు మంత్రులకు బాధ్యతలు అప్పగించి చేతులు దులుపుకొన్నారని, తూతూ మంత్రపు ప్రకటనలు, సమీక్షలు చేసి ఇతర › 2వ పేజీలో



### రెస్క్యూ ఆపరేషన్‌కు బ్రేక్?

ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయం
సర్కార్ నిర్లక్ష్యమే కొంప ముంచింది
ప్రమాదమని తెలిసీ పనుల పురమాయింపు
టన్నెల్ ఘటనపై వెలుగులోకి నిజాలు › 2

### టెస్టుల్లేవ్.. రక్షణ చర్యల్లేవ్!

ఎస్‌ఎల్‌బీసీకి అన్నీ అనామతు పరీక్షలే
అధ్యయనం చేయకుండానే ముందుకు
నిపుణుల సలహాలూ తీసుకోని ప్రభుత్వం
ప్రమాదకర జోన్ అని తెలిసినా నిర్లక్ష్యం › 3

### మా వాళ్లకు ఏమైనా ఊరోకోం

ప్రభుత్వానికి తేల్చి చెప్తున్న కార్మికులు › 2



### రాత్రి 9 వరకు తవ్వుకోండి

ఇసుక క్వారీల్లో లోడింగ్‌కు టీజీఎండీసీ ఉత్తర్వులు
కేంద్ర మార్గదర్శకాలకు నిలువునా పాతర
సమయం పొడిగింపుపై ఎన్‌జీటీలో క్రిశాంక్ పిటిషన్ › 5

### జేఈఈ పేపర్-2 ఫలితాలు విడుదల

బీఆర్క్ స్టేట్ టాపర్‌గా సాకేత్, బీ ప్లానింగ్‌లో అభయ్ కౌటిల్య › 9



### కొత్త బ్రాండ్లకు గేట్లు ఓపెన్

దేశీ, విదేశీ మద్యం కంపెనీలకు టీజీబీసీఎల్ రెడ్ కార్పెట్
బ్యాక్‌గ్రౌండ్ సర్టిఫికెట్‌తో రావాలంటూ నిబంధన › 6

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 62

| Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- |
| 70 | 133 |
| Retail Live Bird kg | Skin Less kg |
| 92 | 152 |

Conditions Apply.
Issued in the interest of consumers



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో రాజలింగమూర్తి హత్యకేసు వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే, అధికారులు

## భూతగాదాతోనే హత్య

### రాజలింగమూర్తి కేసులో తేల్చి చెప్పిన భూపాలపల్లి ఎస్పీ

మోసపూరితంగా భూమి రాయించుకున్నాడని ప్రత్యర్థుల పగ.. కోర్టులో ఇరువర్గాల కేసులు
ఈనెల 19న కాపుకాసి పథకం ప్రకారం హతం
ఏడుగురు నిందితుల అరెస్టు.. పరారీలో ముగ్గురు
పోలీసుల నిర్ధారణ.. దుష్ప్రచారం పటాపంచలు

కృష్ణ కాలనీ, ఫిబ్రవరి 23 : భూ తగాదాలతోనే నాగవెల్లి రాజలింగమూర్తిని హత్యచేశారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఘటన వివరాలను ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ ఘటనలో 10 మందిపై కేసులు నమోదు › 6వ పేజీలో

## రాహుల్‌కు 'బీసీ' నెగెటివ్ రిపోర్ట్!

- సీఎం రేవంత్‌రెడ్డిపై అధిష్ఠానానికి బీసీ నేతల వరుస ఫిర్యాదులు
- కులగణన లెక్కలు తప్పు అని ఫిర్యాదు చేసిన చింతపండు నవీన్
- రాహుల్‌గాంధీతో మధుయాష్కీ అరగంటపాటు సమావేశం
- రేవంత్ దుందుడుకు ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్రతిష్ఠ
- ప్రజల్లో చులకన అవుతున్నామని వివరించినట్టు సమాచారం

హైదరాబాద్, ఫిబ్రవరి 23(నమస్తే తెలంగాణ): పార్టీ రాజకీయాల పరంగా తనతో విభేదించినప్పటికీ, కులగణన విషయంలో తనకు సహరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేడుకున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ బీసీ నేతలు కలిసి రావడం లేదని విశ్వసనీయంగా తెలిసింది. తెలంగాణలో జరిగిన కులగణన సర్వే, బీసీ జనాభా నివేదిక పెద్ద బోగస్ అని, అంతా తప్పులతడక అని కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నేతలు › 6వ పేజీలో

### రేవంత్‌రెడ్డికి కంటి రెప్పలా బీజేపీ

సుంకిశాల, ఎస్‌ఎల్‌బీసీపై అందుకే స్పందించట్లేదు
సరైన సమయంలో బీజేపీలో చేరుతానన్నందుకే రేవంత్‌పై చర్యలు తీసుకోని కేంద్రం
కాళేశ్వరంపై ఆగమేఘాలపై స్పందించి.. ఇప్పుడు మౌనం వెనుక మతలబు అదే: కేటీఆర్ › 5



### విరాట్ విశ్వరూపం

అజేయ సెంచరీతో చెలరేగిన కోహ్లీ
మెగాటోర్నీలో సెమీఫైనల్లోకి ఇండియా
చాంపియన్స్ ట్రోఫీ నుంచి పాక్ ఔట్?

**పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం**

*ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో పాక్‌ను పాతరేస్తూ టీమ్ ఇండియా విజయపతాకాన్ని ఎగురవేసింది. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో పాక్‌ను కట్టడి చేసిన భారత్.. భారీ విజయంతో సెమీఫైనల్లోకి దూసుకెళ్లినట్టే!. 2017లో లండన్‌లో ఎదురైన ఓటమికి దుబాయ్‌లో ప్రతీకారం తీర్చుకున్న భారత్.. పాక్‌ను అనధికారికంగా ఇంటికి సాగనంపింది. ఇక కింగ్ కోహ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యాడు. చాలారోజులుగా ఎదురుచూస్తున్న అభిమానుల దాహార్తిని తీర్చేలా పరుగుల వరద పారిస్తూ సెంచరీతో అలరించాడు.* › 12

## ఆగని 'ఆర్థిక' పతనం

### జనవరిలోనూ భారీగా పడిపోయిన రాష్ట్ర ఆదాయం

### నిరుడితో పోల్చితే 13 వేల కోట్ల రాబడి తగ్గుదల

- నవంబర్ నుంచి కొనసాగుతున్న ఆదాయ క్షీణత
- ప్రభుత్వ విధానాలతో నేలకరిచిన రియల్టీ రంగం
- 10 నెలల్లో వచ్చిన రిజిస్ట్రేషన్ల ఆదాయం 31 శాతమే
- అంచనాలకు మించి 118.94% అప్పు చేసిన సర్కార్
- రాష్ట్ర ఆర్థిక స్థితిని కండ్లకు కట్టిన కాగ్ తాజా నివేదిక



హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ విధానాల ఫలితంగా రాష్ట్ర ఆర్థికరంగ పతనం కొనసాగుతున్నది. ఓ వైపు పడిపోతున్న ఆదాయం.. మరోవైపు అంచనాలకు మించిన అప్పులతో ఆర్థిక సమతుల్యత దెబ్బతిన్నది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా కాగ్‌కు సమర్పించిన నివేదికలోనే వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం పది నెలలకు సంబంధించిన నివేదికను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం 10 నెలలు గడిచిపోగా.. ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయంలో సగం మాత్రమే వచ్చింది. 2024-25 బడ్జెట్‌లో రెవెన్యూ రాబడులు రూ.2,21,242 కోట్లుగా అంచనా వేయగా, జనవరి నాటికి రూ.1,23,815 కోట్లు మాత్రమే వచ్చాయి. అంటే రాబడి 55.96 శాతం మాత్రమే నమోదైంది. గతేడాది › 5వ పేజీలో

*జనవరి నాటికి రెవెన్యూ రాబడులు.. (రూ. లో)*

2023-24లో **1,36,859.69** కోట్లు

2024-25లో **1,23,815.60** కోట్లు

తగ్గుదల **13,044.9** కోట్లు | తగ్గుదల శాతం **9.53**

*జనవరి నాటికి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం*

2023-24లో **11,698.55** కోట్లు

2024-25లో **5,821.88** కోట్లు




ఆదివారం నెక్లెస్‌రోడ్‌లోని నీరాకేఫ్‌ను సందర్శించి ప్రభుత్వ చర్యలను నిరసిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నేతలు

## నీరాకేఫ్‌ను తరలిస్తే నిప్పుల గుండమే

అది మా గౌడన్నల ఆత్మగౌరవ పతాక
దాన్ని టచ్ చేస్తే రాష్ట్రవ్యాప్త ఆందోళనలే!
వారంలోగా నిర్ణయం వాపస్ తీసుకోవాలి
లేదంటే అసెంబ్లీ, సెక్రటేరియట్ ముట్టడిస్తాం
మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక

### తరలించే ఆలోచన లేదు

ఎక్సైజ్ మంత్రి కార్యాలయం ప్రకటన › 5
'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

*సుందరమైన నీరాకేఫ్‌ను చాట్ భండార్‌లా మార్చారు. కుట్రలో భాగంగానే రూపురేఖలు మార్చారు. ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి గౌడన్నల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. కాంగ్రెస్‌ను నమ్ముకున్న గౌడన్నల గుండెలపై తన్నారు. -శ్రీనివాస్‌గౌడ్*

## యువతిపై సామూహిక లైంగికదాడి

### తప్పించుకున్న బాధితురాలి అక్క

› 9

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో ఘటన